## స్వాతంత్య్ర సమరయోధుడు మల్లేశం గౌడ్ మృతి



మల్లేశం(ఫైల్)

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 8 : స్వాతంత్య్ర సమరయోధుడు గడ్డం మల్లేశం గౌడ్ (92) మృతి చెందారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని హాస్పటల్‌లో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఎంఎస్ రాజలింగం బృందం, బత్తిని మొగిలయ్యతో కలిసి స్వాతంత్య్ర పోరాటంలో ఆయన పాల్గొన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటన చేస్తూ వరంగల్ చేరుకున్న సమయంలో ఆయనను కలిసిన వారిలో మల్లేశం గౌడ్ ఒకరు. స్వాతంత్య్రానంతరం ఆయనకు ప్రధాని ఇందిరాగాంధీ తామ్ర పత్రం అందజేశారు. అతడికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూమార్తెలు. కాగా, ఇద్దరు కుమారులు మృతి చెందారు. మల్లేశం మృతి విషయం తెలుసుకున్న 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, నాయకుడు పూర్ణచందర్, ఉర్సు పీఠాధిపతి ఉబేద్ బాబా, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, మాజీ కార్పొరేటర్లు కొంతం తారమోహన్, కేడల పద్మ, కర్ర కుమార్ తదితరులు నివాళులర్పించారు. శుక్రవారం రంగశాయిపేట హిందూ శ్మశానవాటికలో మల్లేశం పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**లోన్స్**

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-321475

**కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మకం**

★GWMC పరిధి ధర్మారం, నర్సంపేట్ రోడ్ న్యూ వెంచర్ 20 ఎ. బుకింగ్ మొదలైంది. మా పాత వెంచర్లో రీసెలింగ్ ప్లాట్లు కలవు. వరంగల్ కీర్తి నగర్, ఆరేపల్లి, చింతగట్టు, ఓగ్లాపూర్, ఘన్‌పూర్ (స్టే), O/o. సుబేదారి, HNK. T.స్వామి. సెల్: 9618331226.
NTW-5805

**WANTED**

★ప్రముఖ ప్రైవేట్ సంస్థలో పని చేయుటకు స్త్రీలు (టెలికాలర్స్), పురుషులు, రికవరి బాయ్స్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు ANM, GNM లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 9030538473, 9963415295.
NTW-322874

★**రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)** శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

**CHANGE OF NAME**

I, the undersigned **KANDAKATLA SHIVARAJ** (New Name) previously called **KADAKALTLA SHIVA RAJU** (Old Name), and Residing at H.No. 2-5-308 & 309/404, Raghurama Residency, Nakkalagutta, Hanumakonda Dist.- 506001, T.S. India, and solembly declare.

**CHANGE OF NAME**

★**I, VOORUGONDA LALITHA KUMARI, R/o.** 16-1-828, SRR Thota, Kareemabad Road, Warangal-506 002, T.S. Changed My Name as VURUGONDA LALITHA, W/o. Vurugonda Shankar.
NT-000

**CHANGE OF NAME**

★**I, YEGEDAPALLI VIJAYA, D/o.** Mondaiah, R/o. 6-2-71, Hussainipura, Karimnagar, TS, have Changed My Name as AYISHA, W/o. Mohammad Abbas.
NT-000

★**I, YEGADAPELLI BHOOMAIAH,** S/o. Durgaiah, R/o. 6-2-71, Hussainipura, Karimnagar, TS. Changed My Name as MOHAMMAD ABBAS, S/o. Durgaiah.
NT-000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# డుమ్మా టీచర్లపై చర్యలు తీసుకోండి

- చాలామంది ఉపాధ్యాయులు స్థానికంగా ఉండడం లేదు
- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అనర్హులను ఎంపిక చేస్తున్నరు
- తుఫాన్‌తో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- వరంగల్ జడ్పీ సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

వరంగల్, డిసెంబర్ 8(నమస్తేతెలంగాణ) : స్థానికంగా ఉండని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు అనర్హులను ఎంపిక చేస్తున్నారని, తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున చెల్లించాలని, డబ్బు చెల్లించిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేయాలని వరంగల్ జిల్లా ప్రజాపరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అధ్యక్షతన శుక్రవారం వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు హాజరయ్యారు. ముందుగా జనగామ జడ్పీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. అనంతరం సభ్యులు వివిధ అంశాలను ప్రస్తావించడంతో సమావేశం వాడీవేడిగా జరిగింది. కొన్ని అంశాలపై సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.

### అధికారులు పంట నష్టాన్ని పరిశీలించలేదు

జడ్పీ వైస్ చైర్మన్, దుగ్గొండి జడ్పీటీసీ ఏ శ్రీనివాస్, జడ్పీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, నల్లబెల్లి జడ్పీటీసీ పెద్ది స్వప్న మాట్లాడుతూ కొద్దిరోజుల నుంచి తుఫాన్ ప్రభావంతో వివిధ పంటలకు నష్టం జరిగిందని, అయినా అధికారులెవరూ పంటలను పరిశీలించలేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి నివేదిక రూపొందించాలని, గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరికొందరు సభ్యులు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించడంతో ఎకరానికి రూ.10 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది.

### రైతులకు యంత్రాలు అందించాలి

నర్సంపేట నియోజకవర్గంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కోసం డీడీల రూపంలో డబ్బు చెల్లించిన రైతులకు యంత్రాలు, ఇతర పరికరాలు అందించాలని జడ్పీటీసీలు పెద్ది స్వప్న, ఏ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా మంజూరు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా యంత్రాలు, ఇతర పరికరాలు పొందేందుకు రైతులు ఇటీవల డీడీల రూపంలో డబ్బు చెల్లించగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పథకం అమలును ఆపేశారని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసినందున వెంటనే యంత్రాలు, ఇతర పరికరాలు పంపిణీ చేయాలన్నారు. దీనికి జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ సమాధానమిస్తూ ప్రస్తుతం వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలును పక్కన పెట్టాలని తమకు ఆదేశాలు అందినట్లు చెప్పారు.

### నార్లాపూర్ హెల్త్ సబ్‌సెంటర్‌కు తాళం

రాయపర్తి మండలం మైలారంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో ఒక ఏఎన్ఎం పాల్గొని డ్యాన్స్ చేశారని రాయపర్తి జడ్పీటీసీ కుమారస్వామి ఆరోపించారు. ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో వెంకటరమణ చెప్పారు. నడికూడ మండలం నార్లాపూర్‌లోని హెల్త్ సబ్‌సెంటర్‌కు తాళం వేసి, మూసి ఉంటుండడంతో వైద్యం అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నడికూడ ఎంపీపీ ఎం అనసూర్య అధికారుల దృష్టికి తెచ్చారు. కంఠాత్మకూరులో లీకేజీల వల్ల తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు.

### విద్యాశాఖ పని తీరుపై గరంగరం

జిల్లాలో విద్యాశాఖ పనితీరుపై పలువురు సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో చాలామంది స్థానికంగా ఉండడం లేదని, సమయానికి విధులకు రావడం లేదని, ఇలాంటివారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ పెద్ది స్వప్న, చెన్నారావుపేట ఎంపీపీ విజేందర్ డిమాండ్ చేశారు. పని దినాల్లో టీచర్లు రైళ్లు, బస్సుల ద్వారా స్కూళ్లకు వచ్చిపోతున్నారని, ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం కోల్పోతున్న పేరెంట్స్ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఎంపీపీ విజేందర్ ఆరోపించారు. జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'జిల్లా బాస్‌గా మీరు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేయకపోతే ఎలా?, జిల్లా కేంద్రం నుంచి కదలకపోతే స్కూళ్లు ఎలా నడుస్తాయి?' అని డీఈవో వా సంతిని ప్రశ్నించారు. 'ఫిర్యాదులపై విచారణ జరిపించండి, ప్రభుత్వ స్కూళ్లు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేలా చర్యలు తీసుకోండి' అని ఆదేశించారు. విద్యాశాఖలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం అనర్హులను ఎంపిక చేస్తున్నారని సభ్యులు ఎండగట్టారు. పనిచేసే ఉపాధ్యాయులకు గాకుండా పనిచేయకుండా పైరవీ చేసుకునే టీచర్లకు అవార్డులొస్తున్నాయని వర్ధన్నపేట, పర్వతగిరి జడ్పీటీసీలు భిక్షపతి, సింగులాల్ ఆరోపించారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ బెస్ట్ టీచర్ అవార్డు కోసం అనర్హులను ఎంపిక చేస్తున్నారని, విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించేవారికే అవార్డు ఇస్తే వారిని ప్రోత్సహించినట్లవుతుందని చెప్పారు. డీఈవో మాట్లాడుతూ బెస్ట్ టీచర్ అవార్డుకు ఉపాధ్యాయులను ఎంపిక చేయడంలో తన ప్రమేయం లేదని చెప్పారు.

### కరెంటు సరఫరాపై లొల్లి

కరెంటు సరఫరా విషయంలో సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. జడ్పీ వైస్ చైర్మన్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు ఉచితమని కాంగ్రెస్ పేర్కొందని, ఒకవేళ 250 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగించుకున్న వినియోగదారులకు 200 మినహాయించి 50 యూనిట్లకు చార్జి వేస్తారా? ఎలా అమలు చేస్తారనే విషయమై స్పష్టత ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ జిల్లా అధికారిని కోరారు. వర్ధన్నపేట జడ్పీటీసీ భిక్షపతి మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంటు సరఫరాపై జీవో వచ్చిందా? 24 గంటల కరెంటు ఇస్తున్నారా? లేదా? తెలపాలన్నారు. ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మాట్లాడుతూ 200 యూనిట్ల విద్యుత్తుకు సంబంధించి ఇంకా ప్రభుత్వం నుంచి గైడ్‌లైన్స్ రాలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో పర్వతగిరి జడ్పీటీసీ సింగులాల్, చెన్నారావుపేట ఎంపీపీ విజేందర్, రాయపర్తి ఎంపీపీ అనిమిరెడ్డికి మధ్య వాగ్వాదం తలెత్తడంతో జడ్పీ అధ్యక్షురాలు కలుగజేసుకొని శాంతింపజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని, ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, హామీల అమలుకు మూడు నెలల సమయం ఇస్తామని తెలిపారు.

## జీఎంహెచ్‌లో అగ్నిప్రమాదం

- స్టోర్‌రూంలోని వస్తువులు దగ్ధం.. రూ.3 లక్షల మేర నష్టం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 8 : హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి(జీఎంహెచ్)లో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. దవాఖానలో పనిచేసే సిబ్బంది, ఆర్ఎంవో సారంగం తెలిపిన వివరాల ప్రకారం.. దవాఖానలోని వెనుక ఉన్న స్టోర్‌రూం పైఅంతస్తులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో సుమారు రూ.3 లక్షల విలువైన చీపురు కట్టలు, యాసిడ్, బ్లీచింగ్ పౌడర్ తదితర వస్తువులు కాలిపోయాయి. మంటలను గమనించిన సిబ్బంది, అధికారులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం తప్పింది. స్టోర్‌రూంలో నిల్వ ఉంచిన స్టాక్ కాలి బూడిదైనట్లు అధికారులు చెప్పారు. డీఎంహెచ్‌వో సాంబశివరావు, అడిషనల్ డీఎంహెచ్‌వో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా, ఆ భవనం కిందనే దవాఖానకు సంబంధించిన ఫైల్స్ ఉండగా, వాటికి మంటలు అంటుకోకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.



ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో దగ్ధమవుతున్న స్టోర్‌రూం పై అంతస్థు



మల్లికుదుర్ల శివారు నుంచి ట్రాక్టర్లలో మొరం తరలిస్తున్న వ్యక్తులు

## అక్రమంగా మొరం తరలింపు

వేలేరు, డిసెంబర్ 8 : మండలంలోని మల్లికుదుర్ల శివారు ప్రభుత్వ భూముల్లో నుంచి కొంతమంది అక్రమంగా మొరం తరలిస్తున్నారు. చెట్లను సైతం తొలగించి మొరం తరలిస్తున్నారు. పెద్దఎత్తున మొరం మట్టి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కొన్ని రోజులుగా మల్లికుదుర్ల, ధర్మసాగర్ మండలం కుషాయిగూడేనికి చెందిన కొంతమంది మొరం తరలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని చుట్టుపక్కల రైతులు కోరుతున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 16మందికి జరిమానా

సుబేదారి, డిసెంబర్ 8 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 16మందికి రూ.16,100 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జీ సీతారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మరో ఇద్దరికి రూ.1,200 జరిమానా విధించారు. అలాగే ఎనిమిది మంది మైనర్లను ఒక రోజు సోషల్ సర్వీస్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.